


# ఆనాటి అపురూప చిత్రాలు
## ఈనాటి సమగ్ర పరిచయాలు

- ప్రొ.డా.జ్ఞానేశ్వర రావు కె.వి.ఎస్



*సినిమా రంగంలో విజయావారి బేనర్‌కి ఒక ప్రత్యేకతవుంది. వారు పక్కా సినిమా స్క్రిప్ట్ తయారుచేసుకునిగాని చిత్రీకరణ మొదలుపెట్టే ప్రశ్నే లేకుండా ప్రతి సంవత్సరం సంక్రాంతి కానుకగా సినిమాలు రిలీజు చేసేవారు. భవిష్యత్తులో ఎదురులేని హీరో, హీరొయిన్లుగా ఎదిగినప్రముఖులు, లబ్ధప్రతిష్ఠులు తొలిరోజుల్లో నెలవారీ జీతాలతో 'ఇగో ప్రాబలమ్స్' తలెత్తకుండా దర్శక, నిర్మాతలకి లోబడి క్రమశిక్షణతో ఒకే త్రాటిపై నడిచి పనిచేసేవారు. సాంకేతికబృందం సరేసరి-అంతా కలిసి ఒకే కుటుంబంలా మసలుకునేవారు. అది సినిమాల స్వర్ణ యుగం. అందువల్ల సినిమాచూస్తున్నంతసేపూ వినోదంతోపాటు ప్రేక్షకులు ఆయా పాత్రలతో తాదాత్మ్యంచెంది సన్నివేశపరంగా ఆయా అనుభూతులను నవరసభరితంగా పంచుకోవడం జరిగేది. పాటలుగాని, నృత్యాలుగాని అశ్లీలం చోటుచేసుకోకుండా సందర్భానుసారంగా, సాంప్రదాయరీతిలో పాలల్లో నీళ్ళలాగా కలిసిపోయి ఆహ్లాదాన్ని కలిగించేవి.*

*హాస్యం పాత్రోచితంగా కథాస్రవంతిలో కలిసిపారేది. వాస్తవికత,నాటకీయత, కాల్పనికత,సృజనాత్మకత సమపాళ్ళలో రంగరించినట్లుగా పడుగుపేకగా సాగేవి. ఒక దృశ్యకావ్యాన్ని ఆవిష్కరించడంలో నటీనటులు పోటీపడి నటించడమేగాక డైరెక్టర్ నుండి లైట్‌బోయ్ వరకు కథాచర్చల్లో పాల్గొని శ్రద్ధాసక్తులు చూపేవారు. 'జనం కోరేది మనం చేయాలి' అనే సంకల్పంతో జనరంజకంగా వినోదాన్ని అందించేవారు. 'షావుకారు' మొదలుకొని 'బృందావనం' వరకు ఎన్నో సినిమాలు తదుపరి చిత్రాలకు ఒరవడిగా , గీటురాళ్ళగా వెలిశాయి.(బ్లాక్ బస్టర్ క్లాసిక్స్‌తో పాటు కొన్ని ఫ్లాప్స్ కూడా జతగూడటం అనూహ్యం!)*

*అంతేకాక 'విజయా పతాక' సినిమాల్లోఎవరినీ నొప్పించకుండా సమకాలీన సాంఘిక సామాజిక సమస్యల ప్రస్తావన ఉండేది. పాటలు సందేశాత్మకంగా ఉండేవి. సంభాషణలు నిజజీవితానికి దర్పణం పట్టేవిగా మలచబడేవి. ఏ పాత్ర నిర్మాణంలోనూ అనౌచిత్యం కనిపించకపోగా, ఆ పాత్రలేనట్లు ఊహిస్తే లోటుగా,వెలితిగా, అసహజంగా అనిపించేది. ఆ 'జిగిబిగి' అంత పకడ్బందీగా ఉండేది. సంభాషణాచాతుర్యానికీ, చమత్కారాలకీ , సామెతలకీ, జాతీయాలకీ, లోకోక్తులకీ, నానుడులకీ కొదవలేదు. మాటలు,పాటలు సానబట్టిన చురకత్తుల్లా పదునుగా, మణిమాణిక్యాల్లా తళుక్కుమంటూ, కొత్త ఆవకాయఘాటులా చురుక్కుమంటూ, తేటతెనుగు తేనెలూరుతూ, భాషనేర్చేవాళ్ళకు పాఠ్యగ్రంథాల్లా ఉండేవి. మచ్చుకి ఒక్క పొల్లుమాటకూడా కానరాకుండా ప్రసిద్ధరచయితలు శ్రద్ధ తీసుకునే వాళ్ళు. పాటలు రసగుళికలే! గాత్రశుద్ధిగల గాయనీ గాయకుల గళాలనుండి జాలువారి అజరామరంగా ఆబాలగోపాలపు నాలుకలపై నర్తించేవి. కళ, ఫొటోగ్రఫీ, సినిమటోగ్రాఫీ బ్లాక్ అండ్ వైట్ రోజుల్లో కూడా అత్యున్నత ప్రమాణాల్లో అబ్బురపాటుగొలిపేవి. సాధారణ ప్రేక్షకుడిని కూడా సహజత్వంతో మొదలుపెట్టి, ఊహాలోకాల్లోకి తీసుకుపోయేవి.అంతర్లీనంగా సమాజానికి మేలుచేసే ఏదో ఒక సందేశం లేకుండా ఏ సినిమా ఉండేదికాదు.*

# గుండమ్మ కథ - 13

వంటింట్లోనుండి ఊదుకుంటూ తింటూ వస్తుంది దుర్గమ్మ: వడియాలు ఎంత బాగున్నాయి? —వచ్చి గుండమ్మపక్కన సోఫాలో చతికిలపడుతుంది.

గుండమ్మ: ఆఁ. తేరగావస్తే వేడివేడిగా బావుండవూ?

దుర్గ: తేరగా ఏంటి? కష్టపడి వండుకున్నానే? ముట్టుకున్నావంటే చేతులు విరగ్గొడతాను.

—ఇద్దరూ: ఆఁఆఁ. —

గుండ: ఛీ.నీతోనాకేంటి?

దుర్గ: ఛీ.నీతోనాకేంటి?

గుండ: ఒసే. నువ్వేంటే నాకెదురుగా?

దుర్గ: ఒసే. నువ్వేంటే నాకెదురుగా?

ఇద్దరూ:నాతో నీకు పోటీయా?

గుండ: నేను ఈ ఇంటి కామందునే?

దుర్గ: నేను ఈ ఇంటి కామందు కోడలి మేనత్తనే?

ఇద్దరూ: ఛీ.పో. —ఇద్దరమ్మాయిలు వచ్చి ఏవండీ.పద్మ వుందాండీ?

గుండ: ఎవరుమీరు?

దుర్గ: ఎవరైతే నీకెందుకు? రండి వచ్చి కూర్చోండి. —వాళ్ళు వేరే సోఫాలో కూర్చుంటారు.

గుండ: ఆవిడ ఇంట్లో లేదు పొండి.

దుర్గ: పొమ్మనడానికి నువ్వెవరు? కూర్చోండి. . (ఆధిపత్య పోరు)

గుండ: ఉండమనడానికి నువ్వెవర్తివే?

దుర్గ: కూర్చోండి.

గుండ: వెటకారంగా––అమ్మా. కాఫీయేనా?ఫలహారంకూడా తెస్తావా?

దుర్గ: ఫలహారంకూడా తెస్తాను. ఏం చేస్తావో చూస్తాను. —వంటింట్లోకి పోతుంది.

గుండ: సిగ్గులేకపోతేసరి. కొంపమీదపడి తేరగా తినడానికొచ్చారా? పొండిపొండి. —వచ్చిన అమ్మాయిలు బెదిరిపోయి వెళ్ళిపోతారు. —వెళ్ళే వాళ్ళని చూస్తూ గంటన్న ప్రవేశం: ఏంటి చెల్లాయ్? బెదిరిన జింకల్లా వెళ్తున్నారు? —బల్లపైవున్న పళ్ళెం తీసుకుని ఫలహారం నోట్లో వేసుకుంటాడు,

గుండ: పనీపాటులేక ఊరిమీదపడి తినడానికి వచ్చారు. పంపించేశాను.

గంట: మంచిపనిచేశావ్. నాకు అర్జంటుగా వంద రూపాయలు కావాలి.

గుండ: వంద రూపాయలే? నాదగ్గర లేవన్నయ్యా.

గంట: లేవంటేకాదు. మావాడొచ్చి గొంతుమీద కూర్చున్నాడు. ఇవాళ నువ్వివ్వాలి. నే పోవాలి. అంతే.

గుండ: నన్ను ఈడ్చి తన్నినా నా దగ్గిర దమ్మిడీ రాలదు.

గంట: తన్నడం అదీ ఎందుకులే. ఆ తాళాలిలా ఇవ్వు.

గుండ: ఆఁ?——వంటింట్లోంచి రెండు పళ్ళాలతో దుర్గమ్మ వచ్చి: ఏరీ?వాళ్ళేరీ?

గంట: వెళ్ళారులే.

దుర్గ: ఏంటమ్మా నీ గడుసుతనం? ఇంటికి వచ్చిన వాళ్ళకి ఇదేనా మర్యాద?

గంట: సరేలే. మా అక్కయ్యకి మర్యాదతెలిస్తే నేనెందుకిలావుంటాను?——చనువుగా ఆమె చేతిలో టిఫిన్ పళ్ళెం అందుకుంటాడు.

దుర్గ: తిను అన్నయ్యా.

గుండ: తినండి. తినండి.ఇలాగే నా ఇల్లు గుల్ల చేస్తున్నారు.

దుతర్గ: ఆ కూతే కుయ్యొద్దన్నాను. ఇంకా నీ ఇల్లెక్కడని?

గుండ: విన్నావా అన్నయ్యా.విన్నావా?

గంట: విన్నాను. ఆవిడ చెప్పిందీ పాయింటే. దుర్గమ్మక్కయ్యా. బూందీ భేషుగ్గావుంది. ఇంకొంచెం పడెయ్యి.

గుండ: భేషుగ్గావుంటుంది. తేరగావచ్చింది భేషుగ్గావుండదూ? కుక్కల్లా పడితింటున్నారు.

దుర్గ: కుక్కలు,నక్కలు అన్నావంటే పళ్ళు రాలగొడతాను. మర్యాదగా మాట్లాడ్డం నేర్చుకో.

గుండ: ఏవిఁటీ? కొడతావా?

దుర్గ: ఏం. నాకేం భయమా? —ఇద్దరూ లేస్తారు.

గుండ:కొట్టే. —ఇద్దరూ కొట్టుకుంటూవుంటె మధ్యలో గంటన్న. ఇంతలో పద్మ పరుగున వస్తుంది. వెనక ప్రభాకరం.

గుండ: పద్మతో: నీవల్లే ఇంటికి శనిపట్టింది. నేనందరికీ అలుసైపోయాను. మొగుడు ముండా అంటే ముష్టికొచ్చినవాడుకూడా ముండా అన్నాడుట. ఔనులే. కొడుక్కే పట్టకపోతే. అందుకే అన్నారు– తల్లి విషం . పెళ్ళం బెల్లం అని.

ప్రభా: చిరాగ్గా: చాల్లేవూరుకో. ఎప్పుడూ ఎవరిమీదో ఒకరిమీదపడి ఏడిస్తేతప్ప నీకు తిన్నతిండి అరగదు. ఐనవాళ్ళన్న జ్ఞానంవుందానీకు? ఇంట్లోవాళ్ళమీద పైవాళ్ళమీద ఏమిటి నీ పెత్తనం? పద పద్మా.

గుండ: ఎక్కడికిరా?

ప్రభా: బెంగుళూరు. ఈ పాడుకొంపలోవుంటే మతికూడా పోతుంది. —మేడపైకి పోతాడు.

గుండ: మీరుపోవడమెందుకు నాయనా. హాయిగావుండండి. నేనే పోతాను. ఈబోడిపెత్తనం నాకక్కరలేదు. ఇంద తాళాలివిగో తీసుకో. —తాళాలు నేలపైకి విసిరి లోనికిపోతుంది.

గంట: దుర్గమ్మకి తాళాలు చూపించి తన చేతికి మట్టి అంటుకోకుండా: తియ్యి. తప్పులేదు. పాపపుసొమ్ము. నాకెంత? వంద చాలు. —దుర్గమ్మ బీరువాలో నోట్లకట్టలు బొడ్లో చీరమడతల్లో వేసుకుని కళ్ళకి అద్దుకుంటుంది. గదిలోకిపోయి తలుపువేసుకుని పెట్టె తెరిచి సొమ్ము భద్రపరుస్తుంది. అంతకు ముందటి దొంగ సామాన్ల మధ్యన. —మేడమీద దంపతులు——పద్మతో ప్రభాకరం: పద్మా. నువ్వు బట్టలు సర్దు. నేనువెళ్ళి పైకం తీసుకొస్తాను. —కిందికి వస్తాడు.

దుర్గమ్మ: ఇదుగో నాయనా. తాళాలు. మీ అమ్మ అలిగి పారేసిపోయింది. ఇంద. —ప్రభాకరం చూస్తే బీరువా ఖాళీ.

ప్రభా :అమ్మా.అమ్మా.

గుండ: ఏం?

ప్రభా: నేను ఊరికి వెళ్తున్నాను. డబ్బు కావాలి.

గుండ: దానికి నాపెత్తనమేంవుంది? తీసుకో.

ప్రభా: అందులో లేదు.

గుండ: ఆఁ?

దుర్గ: పిల్లలు ప్రయాణమైపోతుంటే ఏవిఁటీ మధ్యలో?

గుండ: ఏమైందో నాయనా. కావాలంటె నా పెట్టె వెతుక్కో.

దుర్గ: ఆహాఁహాఁ. దొంగతనం తెలిసేలా చేస్తారా ఏవిఁటి? ఏ చీర మడతల్లో దాచావో ఏంటో? ఉండు చెప్తాను. –గుండమ్మ గదిలోకిపోయి బీరువాలో చీరలు కింద పడేసి బొద్దులో డబ్బు తెచ్చి ప్రభాకరానికి ఇస్తుంది :ఇదుగో నాయనా.

గుండ: ఇంతేనా? ఐదువేలు ఉండాలే?

దుర్గ: అదికూడా ఎక్కడ దాచావో ఆరా తీస్తాంగా? నీకెందుకు.నువ్వువెళ్ళు నాయనా. –ప్రభాకరం నిష్క్రమిస్తాడు.

గుండ: అన్నయ్యా. చూశావా ఈ అన్యాయం?

గంట: అమ్మ పుట్టిల్లు మేనమామదగ్గరా అని. నీ సంగతి నాకు తెలీదూ?

గుండ: ఛీ. మీ బతుకులుపాడుగానూ. నా డబ్బు కాజేసి నామీదే దొంగతనం అంటగడతారా?

దుర్గ: ఏయ్. పళ్ళు రాలగొడతాను. –దుర్గమ్మ గుండమ్మని కొడుతుంది. గంటన్న చోద్యం చూస్తాడు, దుర్గమ్మ గుండమ్మని గదిలోపెట్టి గడియ వేస్తుంది. గంటన్న: వెయ్యి. దుర్గమ్మ అలిసిపోయి: అమ్మయ్య.–దుర్గమ్మ గంటన్నకి డబ్బిస్తుంది.

గంటన్న: వీళ్ళు కొట్టుకుంటే నాకు అలుపొచ్చింది.

★★★

గెస్ట్ హౌస్‌లో –వెంకన్న:ఇదిగో మీ ఇల్లు. ––రాజ సరోజకి వసతి చూపిస్తాడు.

వెంక: ఇది మీరుండేందుకు. తోటలో పన్లన్నీ మీరే చెయ్యాలి.

రాజా –ఆనందం నటిస్తూ: మేముండడానికి ఇంతపెద్దదా?

వెంక: పనిచెస్తున్నన్నాళ్ళూ మీరిక్కడే ఉండొచ్చు.

రాజా: ఈ ఇంట్లో ఎవరుండేవారు?

వెంక: ఎవరూలేరు. పెద్దయ్యగారు తోటకివచ్చినప్పుడు కాసేపుకూర్చుని వెళ్ళిపోతారు.

రాజా సరోజతో: ఓహో. పెద్దయ్యగారుండేవరన్నమాట.

రాజా: మరి చిన్నయ్యగారు?

వెంక: ఇప్పుడులేరుగా?

రాజా:ఏం?

వెంక: అలిగివెళ్ళిపోయారు. ఆయనొచ్చేవరకూ ఈ తోటకి యజమాని మీరే.

రాజా: హిహి. యజమానా? కొంపదీసి యజమానని చెప్పేసి జీతమివ్వరా ఏంటి?

వెంక: ఎందుకివ్వరూ? పెద్దయ్యగారితోచెప్పి అన్ని ఏర్పాట్లూ నేను చేస్తాను.

రాజా: సరే. మీపేరేంటి?

వెంక: నాపేరా. ఎంకన్న.

రాజా: ఇదుగో. వెంకన్నగారూ. మా ఇద్దరికీ జీతం సమానంగా ఇవ్వాలి. ఆడపిల్లకదాని జీతం తక్కువిస్తే నేనూరుకోను.

సరో: అవన్నీ ఇప్పుడెందుకండీ?

రాజా: నీకు తెలీదు.నువ్వూరుకో. జీతం ముందుగా మాట్లాడుకుంటే ఎందుకైనా మంచిది. ఏం వెంకన్నా?——సర్దుకుని—— వెంకన్నగారూ?

వెంక: ఓ అలాగే ఇప్పిస్తాను. మీక్కావలసిన వంటపాత్రలన్నీ అక్కడున్నాయి. నే వస్తా.

రాజా సరోజతో: నువ్వు లోపలికివెళ్ళి సర్దుకో.

★★★

తోటలో,పొలంలో రాజా ఎడ్లతో నాగలిపట్టగా, సరోజ తట్టలు మోస్తుంది. పని ఐనాక—

రాజా: నాకు దాహంగావుంది.ఒక కొబ్బరిబొండాం పట్రా.

సరో: అడక్కుండాతెస్తే దొంగతనం కదండీ? (నిజాయితీ)

రాజా: దొంగతనమా? నీకు తెలీదూ? ఇప్పుడు కొత్త కేకలొచ్చాయ్. దున్నేవాదిదే భూమి.-ఏలేవాదిదే రాజ్యం! —ఇద్దరూ బొండాలు కొట్టుకు తాగుతారు.

★★★

గంటన్న కొడుకు: గుండత్తా. గుండత్తా.

సోఫాలో దుర్గమ్మ: ఎవరు నువ్వు?

వాడు: గంటయ్యకొడుకు గోవిందనిలే.

దుర్గ:ఆఁ.నువ్వా నాయనా? రా ఇలా కూర్చో.

గోవింద: కూర్చోడానికేంగాని గుండత్తేదీ?

దుర్గమ్మ: ఆలోపల ఏడుస్తోంది. —వాడు పెరట్లో వరండాలో గుండమ్మనిచూసి: (genuineగా) ఏంటి గుండత్తా.ఇలా కూర్చున్నావ్? అశోకవనంలో సీతమ్మోరిలాగా. అయ్యో అయ్యో అయ్యో. ఇదేవిఁటి ఇంత చిక్కిపోయావు?

గుండ: ఏముందినాయనా.

గోవిం--నాటకీయంగా: ఆఁ మహారాణిలాగా చక్రంతిప్పినదానివే?

గుండ: ఏదో అలా ఐపోయిందినాయనా. ఈనాటికిలా ఆ రాక్షసి చేతిలోపడి నాగతి ఇలాగయింది.

గోవిం: ఎవరామనిషి?

గుండ: పద్మలేదూ? దాని మేనత్త.

గోవిం: దానిసంగతి నేను చూసుకుంటాను. ఏదీ. వందిలా పడెయ్యి.

గుండ: నాదగ్గిర ఏముందినాయనా? ఇప్పుడు పెత్తనమంతా దానిదేగా? కట్టలకికట్టలు, వేలకివేలు మూటకట్టివుంచింది.

గోవిం: ఆఁ. వస్తా. —గుండమ్మ మెటికలు విరుస్తుంది.

★★★

COMMENTS